


# కరపత్రం

SINCE 2014

బుధవారం డిసెంబర్ 18 2024 | సంపుటి :0 | సంచిక : 70 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

# హరీశ్‌రావు సభను

# తప్పుదోవ పట్టిస్తున్నారు: డిప్యూటీ సీఎం భట్టి



- శాసనసభను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తప్పుదోవ పట్టిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు.
- స్పీకర్ అనుమతితో అప్పులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
- శాసనసభ సమావేశాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.
- ఈ సందర్భంగా హరీశ్‌రావు, భట్టి విక్రమార్క మధ్య వాదన కొనసాగింది.

**ఏడాదిలోనే రూ.1.27లక్షల కోట్ల అప్పు: హరీశ్‌రావు**

తొలుత భారాస సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ ఆర్‌బీఐ వివరాల ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.1.27లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. ఐదేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఈ ప్రభుత్వం చేసిన అప్పు రూ.6.36లక్షల కోట్లకు చేరుతుందన్నారు. భారాస హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.4,17,496 కోట్ల అప్పు చేస్తే.. రూ.7లక్షల కోట్ల పైచిలుకు అంటూ గోబెల్స్ ప్రచారం చేశారన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినట్లు తెలిపారు. అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ చేపట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చడం తమకు సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని.. ఇప్పుడు అప్పుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారని విమర్శించారు.

## తెలంగాణలో మరో రెండ్రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు: వాతావరణ కేంద్రం



హైదరాబాద్: తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు.. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ శీతల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ పడతాయని ప్రకటించింది. అల్పపీడన ప్రభావం నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉందని.. సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ. ఎత్తు వరకు విస్తరించిందన్నారు. ఈ అల్పపీడనం రాగల 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ - వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## సీఎం పేరు మర్చిపోవడమే అల్లు అర్జున్ చేసిన తప్పా?: కేటీఆర్



హైదరాబాద్: పుష్ప-2 సక్సెస్ మీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పేరు మర్చిపోవడమే నటుడు అల్లు అర్జున్ చేసిన తప్పా? అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం పేరు మర్చిపోయినంత మాత్రాన అరెస్ట్ చేస్తారా? అని నిలదీశారు. "అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు పెట్టండి. మొదట ప్రజా సమస్యలపై చర్చిద్దాం. స్కాములు, ఫార్ములా అంటున్నారు.. అన్నీ చర్చిద్దాం. కేబినెట్ మీటింగ్‌లో కాదు.. అసెంబ్లీలో చర్చ పెట్టండి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు.. నిరసనల మధ్య 3 బిల్లులకు ఆమోదం



భారాస, భాజపా సభ్యుల నిరసనల మధ్య తెలంగాణ శాసనసభ మూడు బిల్లులకు ఆమోదం తెలపింది.

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం భారాస, భాజపా డిమాండ్ చేశాయి. భారాస, భాజపా సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎప్పుడు?: భాజపా ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి



- హైదరాబాద్: ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్తయిందని..

2లో

## సంధ్య థియేటర్ ఘటన.. బాలుడి ఆరోగ్య పరిస్థితి వెల్లడించిన సీపీ



- ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

2లో

## టీజీ సెట్స్ -2025 కన్వీనర్లు వీరే..

హైదరాబాద్ : తెలంగాణలో ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే సెట్లకు ఉన్నత విద్యామండలి కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు ఏడు సెట్లకు సంబంధించి కన్వీనర్లను నియమిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏ యూనివర్సిటీ ఏ సెట్‌ను నిర్వహిస్తుందో కూడా ప్రకటించింది. ఇక సెట్ల నిర్వహణకు సంబంధించిన తేదీలను త్వరలోనే విడుదల చేస్తామని ఉన్నత విద్యా మండలి వెల్లడించింది.

2లో

## కాంగ్రెస్‌ను దించేందుకు ఉపాయం ఉందా అని ప్రజలు అడుగుతున్నారు : కేటీఆర్



- అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.
- రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు.
- అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు.
- ఈ %-% కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు.
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు.

2లో

## హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్నారు.

2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం డిసెంబర్ 18 2024

# సంపాదకీయం

## విధానాలలో మరింత సాహసం కావాలి!

ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు బడ్జెట్ పరిమితులను దృష్టిలో ఉంచుకోకుండా గెలుపే లక్ష్యంగా అంతులేని హామీలు ఇవ్వడం, ప్రజలు వాటిని విశ్వసించి ఓట్లేస్తే, గెలిచి అధికారం చేపట్టాక వాటిని అరకొరగా అమలు చేయడం, కొన్ని హామీలనైతే అసలే పట్టించుకోకపోవడం గత నాలుగు దశాబ్దాలుగా ఆనవాయితీ కొనసాగుతున్నది.

గత నిరంకుశ పాలకులపై, వారి విధానాలపై, ఎన్నికల హామీల ఉల్లంఘనపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో విమర్శలు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ భాషలో మాట్లాడితే, రేవంత్ కూడా అదే భాషలో సమాధానం చెప్పేవారు. తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనపై విముఖతతో ఉన్న సాధారణ ప్రజలు నాటి రేవంత్ దూకుడును, ఆయన భాషను హర్షించి ఉండవచ్చు. కానీ అధికారం చేపట్టాక కూడా రేవంత్ భాషలో పెద్దగా మార్పు లేదు. అదే దూకుడును కొనసాగిస్తున్నారు. ఇచ్చిన హామీల అమలులో గత ప్రభుత్వానికి భిన్నంగా వ్యవహరిస్తేనే ప్రజలు ఇలాంటి దూకుడును హర్షిస్తారు. లేదంటే విముఖత ప్రదర్శిస్తారు. “మూసీ పునరుజ్జీవనం లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డొస్తే, ఎవరినైనా బుల్డోజర్‌లతో తొక్కేస్తాం” అని ఇటీవల ముఖ్యమంత్రి హెచ్చరించారు. నిజానికి ఈ బుల్డోజర్ భాష బీజేపీ నాయకులది. బుల్డోజర్ ఆచరణ కూడా బీజేపీ ప్రభుత్వాలదే. ఈ భాషను, చర్యలను ఇటీవల సుప్రీంకోర్టు తప్పుపట్టింది కూడా. రేవంత్ అదే భాషనూ, చర్యలనూ అరువు తెచ్చుకోవడం అంటే, బీజేపీ నిరంకుశ భావజాలాన్ని అరువు తెచ్చుకోవడమే. తెలంగాణలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలనే రాజకీయ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకీ, ముఖ్యమంత్రికీ ఉంటే ఈ బుల్డోజర్ భావజాలానికి గురికాకుండా కొన్ని రంగాలలో రొటీన్‌కు భిన్నంగా స్పష్టమైన విధానాలను రూపొందించాలి. వాటిని ధైర్యంగా ప్రకటించి అమలు చేసే సాహసాన్ని ప్రదర్శించాలి.

ముఖ్యంగా ప్రజాస్వామిక పాలనా స్ఫూర్తికి భిన్నమైన పోకడలను ప్రభుత్వం సవరించుకోవాలి. దామగుండం, మూసీ, లగచర్ల, దిలావర్‌పూర్ లాంటి ఘటనలు ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే ఆయా ప్రజల ఆందోళనలపై “రాజకీయ ప్రేరేపితం” అన్న ముద్ర వేయటం, పోలీసు బలగాలతో ఆ అసంతృప్తిని అణచివేయాలని చూడటం తగని పని. ప్రజలతో, ప్రజా సంఘాలతో, పౌర సమాజ ప్రతినిధులతో చర్చల ద్వారా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూనుకోవాలి. ఆ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళడానికి ఒక శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. తక్షణం ముందుకు వచ్చిన సమస్యను ఏదో ఒక హామీ ఇచ్చి మభ్యపెట్టి, కాలం దాటేయాలని చూడకుండా, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించడానికి చర్చలు కొనసాగించాలి. దిలావర్‌పూర్‌లో ప్రజల డిమాండ్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని ఆపేసింది. కానీ మహిళలతో సహా, అక్కడ పోరాడిన ప్రజలపై అక్రమ కేసులు పెడుతున్నది. ఈ ధోరణి అక్కడి ప్రజలకు సరైన సూచనలు ఇవ్వదు.

ప్రజా భవన్‌లో వారానికి రెండుసార్లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణిని మరింత బలోపేతం చేయాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండీ ప్రజలు తమ నిత్య జీవిత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వాటిని స్థానికంగానే వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఇందుకుగాను ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా పౌర సేవల చట్టాన్ని ఆమోదించి అమలు చేయాలి. ప్రజల ఫిర్యాదులకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్‌ను వెంటనే ప్రారంభించాలి.

రేవంత్‌రెడ్డి పాలన రెండవ సంవత్సరంలో ప్రవేశించింది. గతంలో హామీ ఇచ్చి అమలు చేయని అంశం ఒకటి ప్రజలకు ఇంకా జ్ఞాపకం ఉంది%-% అదే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత. ఈ డిసెంబర్ 9 నుంచి మొదలైన అసెంబ్లీ సమావేశాలలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించి, వాటిని అమలు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలి. అలాగే వివిధ వర్గాల శ్రేయస్సు దిశగా విస్పష్ట విధాన ప్రకటనలు చేయాల్సిన అంశాలు మరెన్నో ఉన్నాయి.

ఎన్నికల మేనిఫెస్టోలో పేద మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, కార్మికులకు, ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు, దళితులకు, ఆదివాసీలకు, వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలి. అందుకు అవసరమైన విధాన ప్రకటనలను ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాలలో చేయాలి. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలోనే, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్, ముస్లిం డిక్లరేషన్‌ల అమలు ప్రారంభిస్తామని స్పష్టంగా ప్రకటించాలి.

వ్యవసాయ రంగంలో సమగ్ర వ్యవసాయ విధానం, శాస్త్రీయ పంటల ప్రణాళిక, సేంద్రియ వ్యవసాయ విధానం రూపకల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, 2025 ఖరీఫ్ నుండీ వాటిని అమలులోకి తీసుకువస్తామని ప్రభుత్వం ప్రకటించాలి. వానాకాలం, యాసంగి సీజన్‌లలో కేవలం వరిని ప్రోత్సహించడం కాకుండా, పప్పు ధాన్యాలను, నూనె గింజలను, చిరు ధాన్యాలను, కూరగాయలను ప్రోత్సహిస్తామని, స్పష్టంగా అసెంబ్లీలో ప్రకటించాలి.

## హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్నారు.

“గతంలో పర్మిషన్ తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు వెళ్లం. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు. కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా పరిశీలిస్తుంది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా రాదు. వారి ఇళ్లను కూల్చివేస్తున్నామనే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు” అని రంగనాథ్ కోరారు.

## ఇగోను పక్కన పెట్టకపోతే అగాధంలో పడిపోతారు : మోహన్ భాగవత్



పుణె: ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. “సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం.. మనలో రెండు ‘నేను’లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం (ఇగోతోఉంటే)గానే ఉంటామంటే.. అగాధంలో పడిపోతాం” అని అన్నారు. అలాగే అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు.

గతంలో కూడా భాగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. “దేవుళ్లమని మనకు మనం స్వయంగా ప్రకటించుకోకూడదని.. ఆ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. కొంతమంది మెరుపులా మెరవాలని కోరుకుంటారు. కానీ, పిడుగు పడిన తర్వాత

## ‘ఓటర్లు విసిగిపోయారు’.. జమిలిపై ‘కోవింద్’ కీలక వ్యాఖ్యలు



ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.

జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కోల్‌కతాలో ఓ ఆదివాసి సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారని, తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదన్నారు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో కోవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### వేగంగా ఆర్థికాభివృద్ధి..


“జమిలి ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత.. ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది” అని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఎన్నికల ఈ ప్రక్రియకు ఏకకాల ఎన్నికలు మరింత ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు. నేతలు ఏటా ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఇలా ప్రతిసారి ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఓటర్లు కూడా విముఖత చూపిస్తారని చెప్పారు.

**నిల్చునే ఉండండి: సిబ్బందికి సీఈఓ పనిష్మెంట్**

జమిలి నివేదికపై మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమైన విషయాన్ని కోవింద్ గుర్తుచేసుకున్నారు. మొత్తంగా వీటికి సంబంధించి 18వేల పేజీల నివేదిక ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒకే ఒక్క మౌజ్ క్లిక్‌తో వాటన్నింటినీ చూడొచ్చన్నారు.

## బంగారం అక్రమ రవాణాలో ప్రయాణికుడికి సాయం.. ఉద్యోగి అరెస్టు



అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్న ప్రయాణికుడికి విమానయాన సంస్థ ఉద్యోగి ఒకరు సాయం చేశాడు.

చెన్నై: అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్న ఓ ప్రయాణికుడికి విమాన సిబ్బంది ఒకరు సాయం చేశారు. విమానంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. దీంతో అధికారులు ఇద్దరిని కస్టడీలోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల దుబాయి నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు విమానం చేరుకుంది. ఈ క్రమంలోనే అక్కడున్న అధికారులు సిబ్బందితో సహా ప్రయాణికులను తనిఖీలు చేశారు. అనుమానంతో ఓ ప్రయాణికుడిని ప్రశ్నించగా.. తాను తీసుకొచ్చిన బంగారం విమాన సిబ్బందిలో ఒకరికి ఇచ్చినట్లు అంగీకరించాడు. ఉద్యోగిని తనిఖీ చేయగా అతడి లోదుస్తుల్లో దాచిన 1.7 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నిల్చునే ఉండండి: సిబ్బందికి సీఈఓ పనిష్మెంట్

బంగారం అక్రమ రవాణాకు పాల్పడిన నిందితుడితో పాటు అతడికి సహకరించిన ఉద్యోగిని కూడా అధికారులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇద్దరు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఎయిరిండియా ఇప్పటివరకు స్పందించ లేదు. మరోవైపు.. ఇదే విమానాశ్రయంలో కొకైన్ తరలిస్తున్న మహిళను పట్టుకున్నారు. నిందితురాలిని కెన్యా జాతీయురాలిగా గుర్తించారు. ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ రూ. 14.2 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

## హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

చర్చకు మేం సిద్ధమే: భట్టి

అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే సభలో శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి అప్పులు చేయడం లేదని చెప్పారు. స్పీకర్ అనుమతితో ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో హరీశ్‌రావుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దు. సభను తప్పుదోవ పట్టించొద్దు. గత ప్రభుత్వ లోపాలను ప్రజలకు తెలియజెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. భారాస హయాంలో దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారా? తీసుకునే అప్పుల విషయంలో మేం దాచుకోకుండా చెప్పాం. మీరు మాత్రం అప్పట్లో దాచిపెట్టారు” అని విమర్శించారు.

మాకే నీతులెందుకు చెబుతున్నారంటూ స్పీకర్‌ను ఉద్దేశించి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై భట్టి అభ్యంతరం తెలిపారు. సభాపతిని శాసించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. “బీఏసీ సమావేశంలో హరీశ్‌రావు లేచి కాగితాలు పడేసి బయటకు వెళ్లారు. భారాస హయాంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పీకర్‌గా ఉన్నప్పుడు ఏ నిబంధనలు పాటించారో ఇప్పుడూ అవే పాటించాలి కదా! సభ ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై సభాపతి నిర్ణయం తీసుకుంటారని భారాస హయాంలో మాకు చెప్పారు. ఇప్పుడు ఎందుకు దాన్ని పాటించరు? సభాపతి స్థానాన్ని అందరూ గౌరవించాలి.. నియమాల ప్రకారం నడుచుకోవాలి” అని భట్టి అన్నారు.

అనంతరం హరీశ్‌రావు స్పందిస్తూ రూల్స్ బుక్ ఆధారంగానే తాను మాట్లాడినట్లు చెప్పారు. సభను తప్పుదోవ పట్టించేందుకే భట్టి విమర్శలు చేశారన్నారు. అప్పులపై ఈ సమావేశాల్లోనే చర్చకు అనుమతించాలని స్పీకర్‌ను కోరారు.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎప్పుడు?: భాజపా ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హామీలు నెరవేర్చకుండా ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారని భాజపా శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు.“ఆరు గ్యారంటీలు నెరవేర్చేందుకు తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నారు. అన్ని వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ హామీలపై వాయిదా తీర్మానం ఇస్తే స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అధికార పక్షం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాం” అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

## సంధ్య థియేటర్ ఘటన.. బాలుడి ఆరోగ్య పరిస్థితి వెల్లడించిన సీపీ

మొదటి పేజీ తరువాయి

మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి వచ్చిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. “ బాలుడికి చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారు. డిసెంబరు 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నారు. పూర్తిగా కోలుకునేందుకు సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు బులిటెన్ విడుదల చేస్తారు” అని సీపీ తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

## కాంగ్రెస్‌ను దించేందుకు ఉపాయం ఉందా అని ప్రజలు అడుగుతున్నారు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు.

రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిండని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు.

రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

## టీజీ సెట్స్ -2025 కన్వీనర్లు వీరే..

మొదటి పేజీ తరువాయి

సెట్ల కన్వీనర్లు వీరే..

టీజీ ఎప్‌సెట్ - ప్రొఫెసర్ బీ డీన్ కుమార్( జేఎన్‌టీయూ హెచ్)
టీజీ పీజీసెట్ - ప్రొఫెసర్ అరుణ కుమారి( జేఎన్‌టీయూహెచ్)
టీజీ ఐసెట్ - ప్రొఫెసర్ అలువాల రవి(మహాత్మా గాంధీ యూనివర్సిటీ)
టీజీ ఈసెట్ - ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్(ఉస్మానియా యూనివర్సిటీ)
టీజీ లాసెట్, టీజీ పీజీఎల్‌సెట్ - ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి(ఉస్మానియా యూనివర్సిటీ)
టీజీ ఎడ్‌సెట్ - ప్రొఫెసర్ బీ వెంకట్రామ్ రెడ్డి(కాకతీయ యూనివర్సిటీ)
టీజీ పీఈసెట్ - ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్(పాలమూరు యూనివర్సిటీ)

# పార్లమెంటులో ఒక దేశం-ఒకే ఎన్నిక

# తెలంగాణలో ఒక టీచర్- ఒకే విద్యార్థి.

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో దాదాపు ఎప్పుడూ ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి.సుమారు 100 కోట్లమంది ఓటర్లున్న దేశం ఇది. ఇక్కడ ఎన్నికలనేవి ఒక నిరంతర ప్రక్రియలా కొనసాగుతుంటాయి.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, గత కొన్నేళ్లుగా 'ఒక దేశం-ఒకే ఎన్నిక' నినాదాన్ని వినిపిస్తూ వస్తోంది. అంటే, రాష్ట్రాల అసెంబ్లీలకు.. జాతీయ స్థాయిలో పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్నది ఈ ప్రతిపాదన.ఈ ప్రతిపాదనను పార్లమెంటులో ఆమోదింపజేసి, అమలు చేయడం కోసం కేంద్ర న్యాయశాఖ మంత్రి ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంతో మరోసారి రాజకీయ చర్చ మొదలైంది.ఈ తరహా ఎన్నికల వల్ల ప్రచార ఖర్చులు తగ్గుతాయని, పరిపాలనలో అవరోధాలుండవని, పాలన క్రమబద్ధీకరణ జరుగుతుందని ఈ ఎన్నికలను సమర్థించే వాళు వాదిస్తున్నారు.'ఒక దేశం-ఒకే ఎన్నిక' నిర్వహణ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొమ్మిదిమంది సభ్యుల హైలెవెల్ కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నాయకత్వం వహించారు. దీనిని 'గేమ్ చేంజర్'గా ఆయన అభివర్ణించారు. ఇది దేశ జీడీపీని 1.5% వరకు పెంచగలదని ఆర్థికవేత్తలను ఉటంకిస్తూ ఆయన పేర్కొన్నారు.అయితే, ఇది భారత సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని, కేంద్రంలో అధికార కేంద్రీకరణతోపాటు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. అటు పార్లమెంటులో ఒక దేశం-ఒకే ఎన్నిక బిల్లు..ఇటు తెలంగాణలో ఒక టీచర్ ఒకే విద్యార్థి.ఖమ్మం పట్టణం నుంచి దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో వైరా మండలంలోని నారపునేని పల్లి అనే గ్రామంలో ఉందీ స్కూల్.ఈ స్కూల్లో ఒకే ఒక ఉపాధ్యాయురాలు ఉంది,ఆమె పేరు ఉమాపార్వతి. ఈ స్కూల్ లో ఒకే ఒక స్టూడెంట్ ఉంది, పేరు కీర్తన.తోటి పిల్లలెవరూ లేకుండా ఒక్కదానివే ఉండడం వల్ల ఆడుకోవడానికి, స్కూల్‌లో ఉండటానికి ఇబ్బందిగా లేదా..? అని అడిగితే, అలాంటిదేమీ లేదని చెపుతుంది కీర్తన."నన్ను రోజూ నాన్న స్కూల్‌కు తీసుకువస్తారు. ఇక్కడికి వచ్చాక ఫస్ట్ ఇంగ్లిష్.. తర్వాత తెలుగు చదువుతా. అన్నం తిని వచ్చాక మ్యాథ్స్, ఈవీఎస్ చదువుతా" అని చెప్పింది.ఈ



జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఒక దేశం-ఒకే ఎన్నిక బిల్లు.పార్లమెంట్ ఆమోదం

పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుకునే వీలుంది. ఒక గది మాత్రమే తెరచి ఉంటుంది. ఆ స్కూల్ కార్యాలయం, క్లాస్ రూమ్ అన్నీ అక్కడే. మిగతా అన్ని తరగతి గదులకు తాళాలు వేసి ఉంటాయి.ఒకప్పుడు, అంటే దాదాపు 15 ఏళ్ల కిందట సుమారు 60-70 మంది విద్యార్థులుండేవారని గ్రామస్థులు చెప్పారు. విద్యార్థుల సంఖ్య రానురానూ తగ్గుతూ వచ్చింది."నేను వచ్చినప్పుడు అంటే ఆరేళ్ల క్రితం 24 మంది విద్యార్థులు ఉండేవారు. ఆ ఏడాది ఏడో తరగతి నుంచి ఆరుగురు విద్యార్థులు వెళ్లిపోయారు. తర్వాత క్రమంగా తగ్గుతూ వచ్చారని ఏకోపాధ్యాయురాలు శ్రీమతి ఉమా పార్వతి కరపత్రం తో చెప్పింది.మొదట్లో అంగన్వాడీకి పిల్లలు రాకపోవడంతో గ్రామంలో జననాల రేటు తక్కువగా ఉందని అనుకున్నాం. కానీ, గ్రామస్తులు మూడేళ్లు వచ్చేసరికి పిల్లలను

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపునేనిపల్లి లో ఒక టీచర్ ఒకే విద్యార్థి



ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. కొందర్ని గురుకులాలకు పంపుతున్నారు. అందుకే ఈ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గింది అని చెప్పారు ఉపాధ్యాయురాలు ఉమాపార్వతి.ఒక్కరికే పాఠాలు చెప్పాలంటే ఇబ్బందిగా ఉంటుందా అని అడిగితే.. ఒక్కరికి చెప్పినా, ఎక్కువ మంది పిల్లలకు చెప్పినా బోధనలో తేడా ఉండదు. ఒకే పిల్ల ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చెప్పడానికి వీలుంటోంది అని ఆమె చెప్పారు.ఒక్కదాన్నే ఉండటంతో సెలవులు కూడా తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు ఉమా పార్వతి. ఊరి గుడి లాంటిదే ఈ బడి ప్రస్తుతం ఊళ్లో 20 మంది వరకు బడి ఈడు పిల్లలున్నా వారి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని చెప్పారు కీర్తన తండ్రి నందిగామ అనిల్ శర్మ. తనతో సహా కుటుంబంలో మరికొంత మంది అదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామని ఆయన వివరించారు.నేను పౌరోహిత్యం చేస్తాను. బడి అంటే దేవాలయంతో సమానం. దాన్ని నిలబెట్టాలనే బాధ్యత మనపై ఉండాలి అని చెప్పారాయన.ఏం మీకు డబ్బుల్లేవా? ప్రభుత్వ బడికి పంపించడమేంటి? అంటూ ఊళ్లో కొందరు తనను అడుగుతుంటారని అనిల్ శర్మ చెప్పారు.పోయిన సంవత్సరం మా పాపతో పాటు ఆరుగురు పిల్లలు ఉండే వారు. వారందరూ గురుకులాలకు వెళ్లిపోయారు. మా పాప కూడా లేకపోతే స్కూల్ బంద్ చేసే అవకాశం ఉంది. అందుకే స్కూల్ ఇక్కడ కొనసాగాలంటే మా పాపను అక్కడే చదివించాలనుకున్నా అని చెప్పారు అనిల్ శర్మ.ఈ ఊరి బడిని కాపాడడానికి రూ.11-12 లక్షలు వెచ్చిస్తున్నాం.. డీఈవో తెలంగాణలో 26,105 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, పది మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలు 4,324 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది చదువుతుంటే, 11,393 ప్రైవేటు పాఠశాలల్లో 36 లక్షల మంది చదువుతున్నట్లు విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి.నారపునేనిపల్లి గ్రామంలో ఉన్న ఏకైక విద్యార్థిని కీర్తన చదువు కోసం ఏడాదికి 11 లక్షల నుంచి 12 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నామని చెప్పారు ఖమ్మం జిల్లా డిఈవో సోమశేఖర శర్మ.ఇందులో ఉపాధ్యాయురాలి జీతం, పాఠశాల నిర్వహణ గ్రాంటు, మధ్యాహ్న భోజన ఖర్చు, స్కూల్ అసిస్టెంట్ వేతనం.. ఇలా అన్నీ ఉంటాయని చెప్పారాయన."ఏ ఒక్క విద్యార్థీ చదువుకు దూరం కాకూడదనేది తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశం. పిల్లల సంఖ్య ఎంత తక్కువ ఉన్నా సరే, ఉపాధ్యాయులను నియమించి బోధన కొనసాగిస్తున్నామని డిఈవో చెప్పారు.

**- ఖమ్మం అయిల్నేని రాజేశ్వర్ తో కలిసి**



ఊరి పాఠశాలను కాపాడడానికి బాధ్యతతో పనిచేస్తున్న టీచర్ ఉమా పార్వతి



స్కూలును కాపాడుకునేందుకు తన కుమార్తెను బడికి పంపిస్తున్న అనిల్ శర్మ



ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సోమశేఖర శర్మ



పిల్లల కొరకు ఎదురు చూస్తున్న చదువుల తల్లి ఒడి, ఊరి బడి

## ఎస్సారెస్పీ, డిబిఎం పదహారవ కాలువను వెంటనే మరమ్మతు చేయాలి.

**- ఎస్సారెస్పీ, డిబిఎం పదహారవ కాలువ మాజీ వైస్ చైర్మన్ సొల్లు బాబు.**

**కరపత్రం హుజురాబాద్ /ప్రతినిధి:డిసెంబర్ 17,**

హుజురాబాద్ ఎస్సారెస్పీ, డిబిఎం పదహారవ కాలువ హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఆఫీసు నుండి మెయిన్ కెనాలి నుండి మైనర్ కెనాలి డిబిఎం పదహారవ కాలువ హుజురాబాద్ నుండి రంగాపురం శాలపల్లె ఇందిరానగర్ ఇల్లంతకుంట మీదుగా సిరిసేడు నుండి రాఘవ రెడ్డిపేట వరకు డిబిఎం పదహారవ కాలువ చాలా అధ్వాన్నంగా తయారయింది మెయిన్ కెనాలి నుండి నీరు పోవడానికి నాసు చెత్త చెదారం గడ్డి మొలసి విపరీతమైన ముండ్ల చెట్లు ఇతరఅత్ర చెట్లు మొలిచి నీళ్లు వదిలినప్పుడు ఆఖరి వరకు చేరడానికి చాలా ఇబ్బందిగా ఉన్నది అందులో భాగంగా రైతులకు ఇబ్బంది కలుగుచున్నది కాబట్టి డిబిఎం పదహారవ కాలువకు సంబంధించి మొదటి డిపి,రెండవ డిపి,చిన్న చిన్న మైనర్ కాలువలలో గడ్డి మొలసి చాలా అధ్వాన్నంగా తయారు అయినది కావున అధికారులు చొరవ చూపి కాలువలు బాగు చేయవలెను ఇప్పుడు యాసంగి నీళ్లు వదిలినప్పుడు రైతులకు బాగా సమస్యలు మొదలవుతవి కావున అధికారులు స్పందించి కాలువలు వెంటనే మరమ్మత్తు చేయగలరని ఈ కాలువ కింది ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు మీ

## నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**

నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, %ణజ% షీట్, సస్పెక్ట్ షీట్‌లు, %చీడీఔ% అమలు, %జజజ% పిటిషన్‌లు పెండింగ్ ఆంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇటీవల వృద్ధ దంపతులను పథకం ప్రకారం హత్య చేసిన నిందుతులను పట్టుకునేందుకు కేసును చాలెంజ్ గా తీసుకొని చెధించిన పోలీస్ సిబ్బందికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పకడ్బంది ప్రణాళికతో అందుబాటులో వున్న సాంకేతికన వినియోగించి కీలకమైన హత్య కేసును అనతికాలంలోనే చేధించారని అన్నారు. అదేవిధంగా సరిహద్దు ల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని



సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి , సిఐలు సంజీవ్, మురళి , రాజు ఎస్సైలు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నర్సాపూర్ చిల్డ్రన్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత.

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా..రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శేఖర్ బిక్షపతి నర్సింగరావు శివకుమార్ బాబ్యానాయక్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

**కరపత్రం : రామగిరి ప్రతినిధి, డిసెంబర్17.**

రామగిరి మండలంలోని ఆదివారంపేట, నాగేపల్లి మరియూ రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించడం జరిగింది. మండలంలోని పోలింగ్ స్టేషన్ ల ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియూ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే.

**- అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**

**కరపత్రం హుజురాబాద్/ ప్రతినిధి: డిసెంబర్ 17,**

హుజురాబాద్ మంగళవారం రోజున పెన్షనర్స్ డే సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ అండ్ జమ్మికుంట శాఖల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో టాప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అధ్యక్షతన పెన్షనర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించ నైనది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ ఈరోజు పెన్షనర్స్ తమ పెన్షన్స్ రాజ్యాంగబద్ధంగా పొందడానికి మూలకారకుడైనటువ టి డి ఎస్ నకార పెన్షనర్లకు ఆరాధ్య దైవం అని వారి సేవలు అజరామరం మరియు చిరస్మరణీయమని తెలుపుతూ పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకార సేవలను కొనియాడినారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు%చీూా% మరియు %జూూ% విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేసినారు అదేవిధంగా ఈపీఎఫ్ 95 మరియు సీఎం పిఎఫ్ 98 సింగరేణి ఉద్యోగులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు పొందునట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు కార్యక్రమంలో జిల్లా శాఖ ట్రెజరరి ఇటువంటి తిరుమలయ్య జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య హుజురాబాద్ శాఖ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డిప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య సయ్యద్ మునురుద్దీన్ ఈ రామస్వామి హుజురాబాద్ శాఖ ట్రెజరీ మండల వీరస్వామి జమ్మికుంట శాఖ గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య మేక మల్ల సుధాకర్ పరాంకుశం సనత్ కుమార్ తాటిపాముల కనుకయ్య దొంత హరికిషన్ గంగిశెట్టి సాంబయ్య తాళ్ల పెల్లి రామకృష్ణ తౌటం శ్రీహరి ఎం రవీందర్ ఎస్ సారభద్రస్వామి గాజర్ల బుచ్చిరాజం జక్కే లక్ష్మయ్య ఓరెమ్ వీరయ్య జాన పట్ల కాంతయ్య మంతెన సుదర్శన్ కే రవీందర్ రెడ్డి వేల్పుల భాస్కర్ నల్ల రాజిరెడ్డి గూడూరి స్వామి ఎస్ వెంకన్న ఎల్ రవీందర్ రెడ్డి వి వీరయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం డిసెంబర్ 18 2024

## విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తికి మెరుగైన వైద్యం అందించాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్



ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-
ఖమ్మం జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తి అనే విద్యార్థిని ఎలుకల దాడికి గురై గాయాలపాలైన ఘటనపై మంగళవారం ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని నామ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, మంచి ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎలుకలు కొరికి విద్యార్థులు ఆస్పత్రిపాలవడం అత్యంత బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టళ్లలో శుభ్రత, ఆహారం నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల కోసం పటిష్టమైన ఆరోగ్య భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు..

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్..

హుస్నాబాద్ కరపత్రం ప్రతినిధి:-
హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి తిరుపతి గారి తండ్రి పిల్లి దుర్గయ్య గారు ఇటీవల మరణించగా వారి



కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ గారు పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ఘనంగా పెన్షనర్ల దినోత్సవం.

**- పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి.**
**- జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్.**

ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-

జాతీయ పెన్షనర్ల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు . ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ




కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడీ అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచంద్రరావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సభికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...

-రైతన్నలపై కక్ష సాధింపులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మారాలంటూ..
అన్యాయమవుతున్న గిరిజన రైతులకు న్యాయం జరగాలంటూ... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత...

ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-

**- లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి సంకెళ్లు వేయటం సిగ్గుచేటు అంటూ నినాదాలు...**

**- ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మరియు ముఖ్య నాయకులు..**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారు మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండిస్తూ : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని



ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై కక్ష వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృత, మక్బుల్, పల్లా రోస్ లీనా ,దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, బుర్రి వెంకట్,మాటేటి నాగేశ్వరావు



,కన్నం ప్రసన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరు నాయక్, గుత్తా రవి బిచ్చుల,తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణ రావు,మహిళా నాయకురాలు కొల్లు పద్మ, పల్లా రాజశేఖర్ ,పగడాల నరేందర్ ,ST సెల్ నగర అధ్యక్షుడు సురేష్ ,మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్ ,మైనారిటీ నగర అధ్యక్షుడు శంషుద్దీన్, షకీన,పార్టీ నాయకులు చేతి క్రిష్ణ, దానయ్య , అబ్బాస్, బులుసు మురళీకృష్ణ, బోజెడ్ల రాంమోహన్ ,నిరోష,పార ఉదయ్ ,కిషన్ నాయక్ ,వీరేందర్, సద్దాం షేక్, బురాన్ ,ఉస్మాన్, నెమలి కిషోర్, ఆరెంపుల వీరభద్రం , మలుసూర్ ,నారమళ్ళ వెంకన్న ,పాషా, ఫ్రాన్సిస్, వెంకట్,సూత్రాల శ్రీను ,దరిపెల్లి శ్రీను,,ఉదయ్,లింగరాజు ,కిట్టు ,కోటి ,తిరుమల్ ,వెంకట్ ,సైదా హుస్సేన్ ,కుమ్మరి వెంకటేశ్వర్లు ,ఇమాస ,నగేష్ ,శైలేజా,మాదవి ,ఆస్మా ,నాగరాజు ,అనీల్,షెరీఫ్,వీరేశం గౌడ్ ,ఫక్రుద్దీన్,నాగరాజు,ఖాదర్,చింతపల్లి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

## లక్షలు ఖర్చు పెడితే.. నా కొడుకు శవం గిఫ్టుగా ఇచ్చారు..

**- విద్యార్థి తండ్రి ఎమోషనల్**

హైదారాబాద్ కరపత్రం ప్రతినిధి:-



హయత్ నగర్ లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్ లో లోహిత్ అనే ఏడవ తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చదువు ఒత్తిడి తట్టుకోలేక హాస్టల్?లోనే ఫ్యాన్?కు ఉరివేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. కొడుకు ప్రయోజకుడు కావాలని నారాయణ పాఠశాలలో చేర్పిస్తే.. ఒత్తిడి తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో మృతుడి తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు. కొడుకు చదువు కోసం లక్షలు ఖర్చుపెడితే.. పాఠశాల యాజమాన్యం నా కొడుకు శవం నాకు గిఫ్టుగా ఇచ్చారని విలపించాడు. నారాయణ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం, టీచర్ల వేధింపుల వల్లే నా కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించాడు.నా కొడుకు చనిపోయిన విషయం స్కూల్ యాజమాన్యం ఇప్పటి వరకు నాకు చెప్పలేదని.. పోలీసులు ఫోన్ చేస్తే విషయం తెలిసిందన్నాడు. నా కుమారున్ని చదువు విషయంలో ఎక్కువ టార్చర్ పెట్టొద్దని గతంలోనే చెప్పానని.. అయిన వారు ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాని అన్నారు.విద్యార్థి బాగోగులు పేరెంట్స్ కాకుండా ఇంకా ఎవరికి చెబుతారని.. చనిపోయిన తర్వాత కూడా తమకు సమాచారం ఇవ్వకపోతే ఎలా అని నారాయణ స్కూల్ మేనేజ్మెంట్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. చదువు ఒత్తిడి కాకుండా ఈ స్కూల్?లో ఇంకా ఏదో జరుగుతోందని.. నా కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడా ఇంకా ఏమైనా చేశారా అనే అనుమానం ఉందన్నారు. విద్యార్థుల చావులకు కారణమవుతోన్న నారాయణ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొడుకు మృతదేహాన్ని చూసి తండ్రి విలపించిన తీరు అక్కడ ఉన్న వారందరి చేత కంటతడి పెట్టించింది. విద్యార్థి సూసైడ్ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగే అవకాశం ఉండటంతో స్కూల్ వద్ద పోలీసులు భారీగా భద్రతా పెంచారు.

# జమిలి వెనుక నియంత పాలన కుట్ర

- కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది
- ఏడాది పొడవునా శత వసంతాల సంబురాలు..
- సిపిఐ సమావేశంలో బాగం హేమంతరావు

కరపత్రం ప్రతినిధి/ఖమ్మం :-

జమిలి ఎన్నికల వెనుక బిజెపి కుట్ర దాగి ఉందని నియంతృత్వం వైపు మోడీ ఆలోచనలు సాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్లు జమిలి ఎన్నికలలో మతోన్మాదం ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నాయని ఇది దేశ ఫెడరల్ స్ఫూర్తికి -విరుద్దమన్నారు. చింతకాని, కొణిజర్ల మండలాలు, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల సిపిఐ సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది.




ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉందని తాము ఈ దేశాన్ని శాశ్వతంగా పాలించాలన్నదే బిజెపి, ఆర్ఎస్ఎస్ల లక్ష్యమని -ఆరోపించారు. భారతదేశం సువిశాల ప్రజాస్వామిక దేశమని విభిన్న మతాల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని ప్రాంతానికో భావన ఉండే ఈ దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫూటింపచేయలేవన్నారు. ఇప్పటికే -మత చిచ్చుకు తెరలేపిన బిజెపికి దేశ రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని హేమంతరావు తెలిపారు. దేశంలో పాలన కార్పొరేట్లు, సంపన్న వర్గాల కోసమే సాగుతుందన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు పేదలు, కార్మికులకు అనుకూలమైన చట్టాలు వచ్చాయని ప్రస్తుతం పేదల కోసం ఉన్న పథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిర్బంధాలు, సంపన్న అనుకూల శాసనాలు, వ్యవసాయ రంగం సంక్షోభం, కార్పొరేటీకరణ కారణంగా ప్రజలు కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్న భావనలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టులు బలపడటం చారిత్రిక అవసరమన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగుపెడుతుందని, శత సంవత్సర సంబురాలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, వేలాది మందితో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. -వంద సంవత్సరాల పోరాట చరిత్ర, సాధించిన విజయాలు, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించనున్నామన్నారు. నాటి పోరాట ఘట్టాలను తెలియజేసేందుకు సాహిత్య, సంస్కృతిక రంగాలను వినియోగించుకోనున్నామని హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 30న -నల్లగొండలో శత సంవత్సర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ఖమ్మంజిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, -రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, -ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి -వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.